బిస్మిహీ త ఆలా

# చెడు చూపు యొక్క నష్టములు
# మరియు
# ఆపాపము నుండి రక్షణపొందే
# మార్గాలు

హజ్రత్ మౌలానాజుల్‌ఫిఖార్ అహ్మద్
నఖ్ష్ బందీ మద్దజిల్లహుల్ ఆలి గారి
ఉపదేశములు

బిస్మిహీ త ఆలా

చెడు చూపు యొక్క నష్టములు
మరియు
ఆపాపము నుండి రక్షణపొందే
మార్గాలు

హజ్రత్ మౌలానాజుల్‌ఫిఖార్ అహ్మద్
నఖ్ష్ బందీ మద్దజిల్లహుల్ ఆలి గారి
ఉపదేశములు.

# ముందుమాట

సహోదరులారా !

ప్రస్తుతము మనము జీవించే కాలము విపత్కర కాలం, పాపాలమయం, లజ్జా విహీనమైన, చేష్టలతో, సభ్యత సంస్కారముల లేమితో చాలమంది మన:శ్శాంతి లేక జీవనం గడుపుచున్నారు.

కంటి చూపు ఎంత మహత్తరమయినదో కన్నులు లేనివారికి తెలుసు. ఆచూపు నిషిద్ధ వస్తువులపై పడగానే **చెడుచూపు** గా మారిపోతుంది. జూదం, వ్యభిచారం, దొంగతనం మొదలగునవి పాపాలని అందరికి తెలుసు కానీ **చెడుచూపు** ఎంత హానికరమైనదో చాలమందికి అర్థం కాక ప్రతి క్షణం పైశాచిక ఆనందం పొందుతున్నారు. అల్లాహ్ ఈ ఘోరం నుండి మనందరినీ కాపాడుగాక! ఒక ముస్లిం మస్‌జిద్‌లో ఒక గంట ప్రార్థన (దైవనామస్మరణ, ఖురాన్ చదవడం, ధర్మచింతన) లో గడుపుతాడు. బయటికి వచ్చునపుడు అతని కాళ్ళు మస్‌జిద్‌లో ఉండగనే అతని చూపు బయటకి వెళుతుంది. ఆచూపు **చెడు చూపయితే** అతను చేసిన ఆ ప్రార్థనల పుణ్యాలన్ని నాశనమవుతాయి.



ప్రస్తుతము ఈ ప్రపంచ పరిస్థితులు ఎంత హీనంగా మారాయంటే మన అక్కా చెళ్ళెళ్ల వస్త్రాధరణ మరియు నగ్నమైన సినీ పోస్టర్లు మగవాని చూపులను ఆయస్కాంతంలా వాటివైపునకు లాక్కుంటున్నాయి. మగవాడి చూపులు అటువైపు బాణాల్లాగ దూసుకువెళుతున్నాయి. కొన్ని సందర్భాలలో పురుషులు పరస్త్రీలతో మాట్లాడవలసిన అవసరం ఏర్పడుతుంది. అటువంటి సమయాలలో ఏమి చేయాలనేదే అసలైన ప్రశ్న ? నేను ఇదే ప్రశ్న మా గురువు గారైన **హజ్‌రత్ మౌలానా జుల్‌ఫి ఖార్ అహ్మద్** గారిని అడిగాను. బస్సులో టికెట్ తీసుకోనే సందర్భంలో లేడీ కండక్టర్ ఉంటుంది విమానాశ్రయాలలో, విమానాలలో, ఆఫీసులలో, పరస్త్రీలు ఉద్యోగం చేస్తుంటారు వారి నుండి దృష్టిని ఎలా మరల్చుకోగలము? నా ప్రశ్న విని గురువు గారు మంచి సలహా ఇచ్చారు. అదేమనగా!

స్త్రీల వద్దనుండి టికెట్ తీసుకోవడం, టికెట్ చూపించడం చేతి పనే కాని, కంటిపని కాదు. అలాగే పరస్త్రీతో మాట్లాడడం, అడిగి తెలుసుకోవడం నోటి పని, కంటిపనికాదు. అనగా ఏదైనా వస్తువు ఇచ్చునపుడు చేతితో ఇవ్వండి, చూపును ప్రక్కకు మరల్చండి. ఏ విషయమైన మాట్లాడే అవసరమేర్పడినపుడు చూపు ప్రక్కకు మరల్చి మాట్లాడండి. **"మాషా అల్లాహ్"** ఎంత మంచి సలహా ఇచ్చారో చూడండి. మనం కూడా మన చూపును నిషిద్ధ వస్తువులపై పడకుండా

నియంత్రించుకోవడానికి మార్గాలు వెదకాలి. అయా సమయాలలో గురువు గారు సూచించిన సలహాపై ఆచరిస్తూవుండాలి.

Where there is a will there is a way మనసుంటే మార్గాలేన్నో మనందరి తరుపు నుండి హజ్రత్ గారికి ఆదైవం ఇహపరలోకాలలో సాఫల్యం ప్రసాదించు గాక!

అల్లాహ్ మనందిరికి ఆచరణ యోగ్యం ప్రసాదించుగాక!

(ఆమీన్)

ఇట్లు

ఇస్లాం ధర్మసేవకుడు

## షకీల్ అహ్మద్ నక్ష్‌బందీ





బిస్మిహీ తఆలా

## చెడు చూపువల్ల కలిగే నష్టాలు మరియు ఆపాపం నుండి రక్షణ పొందే మార్గాలు

## హజ్రత్ మౌలానా జుల్‌ఫిఖార్ అహ్మద్ నక్ష్‌బందీ గారి ఉపదేశ రత్నములు

చెడు చూపు గూరించి ఖుర్‌అన్ గ్రంథంలో దైవాజ్ఞ ఇలావుంది.

**ఖుల్లిల్ మూఅల్ మినీన యగుజ్జొ మిన్‌అబ్‌సారిహిమ్ వ యహ్‌ఫుజూ ఫురూజహుమ్....**

**ఖుల్లిల్ మూఅల్ మినాతి యగ్ జుజ్‌న మిన్‌అబ్‌సారిహిన్న వయహ్‌ఫజ్‌న ఫూరూజహున్....**

**అర్థం:-** మీరు ముస్లిం పురుషులతో చూపులను క్రిందికి వుంచమని మరియు తమ మర్మాంగములను (పాప కార్యాల నుండి) కాపాడుకొమ్మని చెప్పండి.

అలాగే ముస్లిం స్త్రీలను చూపులను క్రిందికి వుంచమని మరియు తమ మర్మాంగములను (పాప కార్యాల నుండి) కాపాడుకొమ్మని చెప్పండి. *(సూరయెనూర్ 30-31)*

మానవుల కన్నులు వశము తప్పితే పాపాలకు కారణమవుతాయి మహానీయుల దృష్టిలో **చెడు చూపులు** పాపాలకు పునాదులు. ఈ రెండు రంధ్రాల (కన్నులు) నుండే విపత్తుల దావానలం ఉప్పొంగి మానవ జీవన శైలిని అస్తవ్యస్తం చేస్తాయి.

**షేకుల్ హదీస్ హజ్రత్ మౌలానా జకరియ్యా సాహెబ్ రహ్మతుల్లాహి అలైహి** గారు ఇలా అన్నారు :-

**చెడు చూపు** చాలా ప్రమాదకరమైన రోగము. నా జీవితంలో నేను కొంత మంది జీవన శైలిని గమనించాను. గురువుల సాంగత్యం పొంది వారి ఉపదేశం మేరకు జీవితం గడుపుతూ, ప్రార్ధనల మాధుర్యం పొందుతూ వుండిరి. క్రమంగా వారి చూపులు వక్ర మార్గం పట్టగా సత్కార్యాల పట్ల ఉత్సాహం, ప్రార్ధనలలోని మాధుర్యం, తగ్గి చివరకు ప్రార్ధనలకే దూరమయ్యారు (ఆప్‌బీతీ 4/418)

**షేక్ వాసితి రహ్మతుల్లాహి అలైహి** గారు ఇలా అనేవారు:- అల్లాహ్ ఏ మానవుణ్ణి అగౌరవపరచి, అవమానాల పాలు చేయదలచుకుంటే, అతడిని పరాయి స్త్రీల అందచందాలపై దృష్టిసారించే చెడు అలవాటుకు లోను చేస్తాడు. సింగారించుకుని బజారులో తిరిగే యువతులు మరియు వారి వైపు చూస్తూవుండే వారు అల్లాహ్ క్రోధానికి గురవుతారు.

ఏవిధంగా నిప్పు రవ్వతో అగ్నిజ్వాలలు రేగుతాయో అదేవిధంగా **చెడుచూపు** లతో చెడు కోర్కెలు పుట్టుకొస్తాయి.

అందుకే తమ మర్మాంగాలను పాప కార్యాలనుండి కాపాడాలనుకుంటే తమ కన్నులను **చెడుచూపు** ల నుండి రక్షించుకోవాలి.

హెచ్చరిక :- మన కన్నులను **చెడుచూపు** ల నుండి వారించకపోతే మన హృదయ ద్వారాలు దైవ ప్రకాశంలోనికి రాకుండా మూతబడతాయి.



ధార్మిక గురువులు **(ముర్షద్‌లు)** తమ శిష్యులకు **(మురీద్‌లకు)** **చెడుచూపు** ల నుండి తమ కన్నులను కపాడుకోవడం కోసం సూచించిన మార్గాలను ఇక్కడ వ్రాస్తున్నాను.

1. దారిలో నడచునపుడు ఎదుటి వారి కాళ్ళు మాత్రమే కనబడే లాగున చూపులను బాగా క్రిందకి వంచి నడవాలి.
2. సూపర్ మార్కెట్‌లలో, ఆఫీసులలో, విమానాశ్రయాలలో పురుషులున్న కౌంటర్‌లలో వెళ్ళండి. పరస్త్రీలతో మాట్లాడే అవసరముండదు.
3. తప్పని సరి పరిస్థితులలో పరస్త్రీతో మాట్లాడే అవసరం కలిగినపుడు వారివైపు చూడకుండా మాట్లాడాలి. ఎలాగంటే! మనఃస్పర్ధలు కలిగిన స్నేహితులు ఎలా ముఖాలు మాడ్చుకొని, ఎడమొఖం పెడమొఖంగా మాట్లాడుకుంటారో ఆ విధంగా పరస్త్రీతో మాట్లాడాలి.
4. వీధులలో తగిలించి యున్న సినీవాల్ పోస్టర్లపై, వ్యాపార ప్రకటనలపై దృష్టిని సారించకండి.
5. వాహనాల్లో ప్రయాణించు సమయాల్లో ప్రక్క వాహనాల్లోకి చూడకండి పరస్త్రీలపై చూపు పడే అవకాశముంది.
6. మీరు ఇంటిలో ప్రవేశించే సమయంలో సవ్వడి (దగ్గులాంటి శబ్దం)చేస్తూ ప్రవేశించండి. ఎవరైనా పరాయి స్త్రీ మీ ఇంటి వారితో మాట్లాడుతుంటే మీ శబ్దం విని ఆమె పరదా పాటిస్తుంది.

7. ఇతరుల ఇంటికి వెళ్లి తలుపు తట్టే అవసరం కలిగినపుడు తలుపుకు ఎదురుగా నిలువక ప్రక్కన నిలబడి తలుపు తట్టండి. ఆ ఇంటావిడ వచ్చి తలుపు తెరిచినా మన చూపు ఆమెపై పడదు.

8. పెళ్ళి లేక ఇతర శుభకార్యలలో స్త్రీలు శింగారించుకొని అటూ ఇటూ తిరుగు తుంటారు. అటువంటి కార్యాలకు అసలు వెళ్ళకండి. వెళ్ళవలసివస్తే స్త్రీలు లేని చోట గడపండి. మరియు స్త్రీలు లేని మార్గం గుండా వెళ్ళండి.

9. షికార్‌లకు, పిక్‌నిక్‌లకు అసలు వెళ్ళకండి. వెళ్ళవలసి వస్తే సెలవుదినాలలో కాక, వేరే దినాలలో వెళ్ళండి. ఎందుకంటే ఆరోజులలో చాల తక్కువ మంది యాత్రికులు వస్తారు.

10. బస్సు, రైలు, విమానప్రయాణాలు చేయునపుడు ఇస్లామ్ ధార్మిక విషయాలు, లేదా మహనీయులు జీవిత గాధల పుస్తకాన్ని వెంట తెచ్చుకొని, దానిని చదువుతూ ప్రయాణం సాగించాలి. లేదంటే మనం అటూ ఇటూ చూస్తున్నపుడు మన చూపు పరస్త్రీలపై పడవచ్చు

11. బస్టాండు, విమానాశ్రయం, ప్రవేట్ ఆసుపత్రులు మొదలగు ప్రదేశాలలో "టీవి" మరియు స్త్రీలు వున్న పోస్టర్లు తగిలించి వుంటారు కావాలనే వాటి వైపు నుండి మీరు ప్రక్కకు మరలి కూర్చోండి.



12. అత్యవసర మయినప్పుడే ఇంటర్‌నెట్‌ను ఉపయోగించండి.

13. విదేశాలలో ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో ప్రయాణం చేయవలసి వస్తే అక్కడి ప్రజలవైపు చూడటంలో జాగ్రత్త వహించండి. ఎందుకంటే వేసవి కాలమయితే వారి శరీరాలపై సంపూర్తిగా బట్టలుండవు. అర్ధనగ్నం కన్న ఇంకా హీనంగా వుంటారు. చలికాలమయితే స్త్రీ, పురుషుల వస్త్రాధరణ ఒకేలా వుంటుంది. ఎవరు స్త్రీ, ఎవరు పురుషుడో ప్రత్యేకంగా చూస్తేగాని అర్ధం చేసుకోలేము. కావునా అక్కడ వున్నన్నాళ్ళు నేలవైపు చూస్తూ గడిపి తమ విశ్వాసాన్ని కాపాడుకోవాలి.

14. ఇంటి యందు ఒంటరిగా గడపవద్దు ఏదోఒక పనిలో నిమగ్నమై వుండండి.

15. బాలికల స్కూల్ మరియు కాలేజ్ వున్న మార్గంలో వెళ్ళడం మానుకుంటే మంచిది.

16. పెళ్ళయిన వారు భార్యను ఎల్లవేళలా సంతోషంగా వుంచండి.

17. కాబాగృహపు ప్రదక్షిణ (తవ్వాఫ్) చేయునపుడు పాదాలవైపే చూస్తూ నడవండి. ఎటువంటి పరిస్థితులలో చూపులను అటూ ఇటూ సారిచంకండి.

18. **చెడు చూపు** చూసేవారు నరకంలో ప్రవేశించగానే సీసం కరిగించి, (మరిగించి) అతని కళ్ళలో వేస్తారు. మరియు ఇనుప చువ్వలను (కడ్డీలను) కాల్చి కళ్ళలో పొడుస్తారు. ఈశిక్షను మననం చేసుకుంటూ జీవించండి.

19. పర స్త్రీ పై **చెడుచూపు** పడితే దానికి శిక్షగా 20 రకాతుల నఫిల్ నమాజులు చదవండి. అలా రెండు మూడు సార్లు మనల్ని మనం శిక్షించుకుంటే, అంతరంగంలో అలజడి రేగి, మార్పు చెంది **చెడుచూపు** ను నియంత్రించుకోగలరు.

20. ప్రతి ఇస్లాం నెల 13,14,15 తేదీలలో మరియు ప్రతి సోమ గురువారములలో ఉపవాసం వుండండి. అప్పటికి కూడా **చెడు చూపు** నియంత్రణకాకుంటే, దావూద్ ప్రవక్త గారిలా రోజు మార్చిరోజు ఉపవాసం పాటించండి.

21. 100 సార్లు, లా మర్‌గూబ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప మరేదీ ప్రియమైనది కాదు)

100 సార్లు, లా మత్‌లూబ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప మరేదీ కాంక్షితం కాదు)

100 సార్లు, లా ఇలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప మరెవ్వరు అరాధనకు అర్హులు కాదు.

ఈ కలిమాలను ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రాలలో జపించండి.

22. ప్రతి రోజు తహజ్జుద్ నమాజు చదివి అల్లాహ్ తో హృదయ పరిశుద్ధి కోసం మరియు కంటి చూపు పరిశుద్ధత కోసం దుఆ చేయండి.



## చెడు చూపును నియంత్రించుకున్నవారికి మరణాంతరం దొరికే కానుకలు

1. పరస్త్రీపై చూపుపడకుండా కాపాడుకున్న ప్రతి చూపుకు బదులు అతనికి దైవ దర్శన భాగ్యం లభించును.

2. ప్రళయ దినం నాడు కలిగే కష్టాల బాధకు లోనై కన్నీరు కార్చే బాధ నుండి ఆకళ్ళు కాపాడబడతాయి.






Publisher

Mufti Shakeel Ahmad Naqshbandi

Chennai, Tamilnadu, India.

Mobile + 91-94444 53232

E-mail : shakeel.naqshbandi@yahoo.com


: పాఠకులకు మనవి :

మర్‌హూమ్, హాజీ మదార్ సాహెబ్ (టంగుటూరు) గారి ఆత్మకు శాంతి చేకూరాలని దుఆ చేయగలరు.

ఈ పుస్తకం కావలసిన వారు మరియు ముద్రించదలచిన వారు ఈక్రింది అడ్రసుకు సంప్రదించగలరు


**షేక్ గౌస్‌పీర్,** ఇమామ్ వఖతీబ్

మస్‌జిదే తాజ్, గాంధీనగర్, బద్వేలు – 516 227.

కడప జిల్లా.

సెల్ : 9963621361, 8500345020





ముద్రణ : భారత్ ప్రింటర్స్, (హీరోహోండ షోరూం ప్రక్కన,)

మైదుకూరు రోడ్డు, బద్వేలు. సెల్ : 9030584071